# 7th India – Indonesia Foreign Office Consultations

April 14, 2022

# 7వ భారత్ – ఇండోనేషియా విదేశాంగ కార్యాలయ సంప్రదింపులు

ఏప్రిల్ 14, 2022

1. భారత్-ఇండోనేషియా మధ్య 7వ విడత విదేశాంగ కార్యాలయ సంప్రదింపులు (ఎఫ్ఓసీ), 2022 ఏప్రిల్ 14న ఇండోనేషియాలోని జకార్తాలో జరిగాయి. ఈ సమావేశానికి భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలోని సెక్రటరీ (తూర్పు) శ్రీ సౌరభ్ కుమార్, అలాగే ఇండోనేషియా విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలోని ఆసియా పసిఫిక్ మరియు ఆఫ్రికాకు సంబంధించిన డైరెక్టర్ జనరల్ డా. అబ్దుల్ కదిర్ జైలానీ సహ-సారథ్యం వహించారు. చివరిసారిగా ఇరు దేశాల మధ్య ఎఫ్ఓసీ 2021 జూన్ 25న వర్చువల్‌గా జరిగింది.

2. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో సముద్రపరమైన (మారిటైమ్) సహకారాన్ని మరింతగా పెంచుకోవాల్సిన అవసరం ఉందని, అలాగే భారత్-ఇండోనేషియా సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేసుకోవడానికి తమ నిరంతర నిబద్ధతను ఇరు దేశాల ప్రతినిధి బృందాలు నొక్కిచెప్పాయి. రాజకీయపరమైన పర్యటనలు, రక్షణ మరియు భద్రతా సహకారం, వాణిజ్యం మరియు ఆర్థిక విషయాలు, ఇంకా దౌత్యపరమైన అంశాలతో కూడిన తమ ద్వైపాక్షిక సంబంధాలు అన్నింటినీ వారు సమీక్షించారు. అండమాన్ & నికోబార్ దీవులు మరియు అచే ప్రావిన్స్ మధ్య కనెక్టివిటీని మెరుగుపరచడంతో పాటు ప్రజా రాకపోకలు, ఇంకా సాంస్కృతిక సహకారాన్ని పెంపొందించేందుకు ఇరు పక్షాలు అంగీకరించాయి. ఇటీవలి ప్రాంతీయ మరియు ప్రపంచ పరిణామాలు, అలాగే జీ20లో సహకారం, ఆసియాన్ ఫ్రేమ్‌వర్క్, ఇండో-పసిఫిక్ ఓషన్స్ ఇనీషియేటివ్ (ఐపీఓఐ) అలాగే ఇండో-పసిఫిక్‌పై ఆసియాన్ దృక్పథం (ఏఓఐపీ) విషయంలో తమ అభిప్రాయాలను కూడా వారు పంచుకున్నారు. అంతర్జాతీయ సౌర కూటమి (ఐఎస్ఏ) మరియు విపత్తుల నిరోధక మౌలిక సదుపాయాల కూటమి (సీడీఆర్ఐ)లో చేరాల్సిందిగా కూడా సెక్రటరీ (తూర్పు) ఇండోనేషియాను ఆహ్వానించారు.

3. చర్చలు స్నేహపూర్వక మరియు సుహృద్భావ వాతావరణంలో జరిగాయి. తదుపరి విడత సంప్రదింపులను పరస్పరం అనుకూలమైన సమయంలో భారత్‌లో నిర్వహించేందుకు అంగీకరించారు.

**న్యూఢిల్లీ**
**ఏప్రిల్ 14, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.